APTEL/2009/29308

# స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

మంగళవారం 30-04- 2024

సంపుటి : 15 | సంచిక : 187 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 6 | వెల : రూ. 4

https://expresstelugudaily.com expresstelugudaily

## నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

### విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన అనంతరం టీవీ9 తెలుగు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గానూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షలకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభించగా.. ఏప్రిల్ 20 నాటికి మూల్యాంకన ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పది రోజుల్లో రోజుల్లో డీ కోడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన బోర్డు.. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

### బెయిల్ మీదున్న జగన్.. బాబును జైల్లో పెట్టడా

ఐదేళ్లుగా బెయిల్ మీద ఉంటూ అధికారం చలాయింపు

మద్య నిషేధం పేరున పేదల రక్తం పీల్చిన జగన్

పిఠాపురం రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ విమర్శలు



2లో

### ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

న్యూస్ 24 చానెల్ సర్వేతో తేలింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ట్వీట్



2లో

### ఇదో మాఫియాల ప్రభుత్వం

తెల్లం సమక్షంలోనూ ఇసుక మాఫియా

ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపణ



2లో




# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

గత గ్యారెంటీలకే దిక్కులేదు... కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు

## కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్

**బెంగళూరు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు. కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు.

మిగతా 2లో..

### ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

ఈడీ, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు

ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

2లో

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

నిరంతర ప్రజాసేవే లక్ష్యం

## ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ



**న్యఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ

మిగతా 2లో..



## బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

## అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

- ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు
- ఇరుపార్టీలు ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నారు
- ఎంపీ బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు

మిగతా 2లో..

## చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

- కొండచిలువ నోట్లో తలపెట్టడమే
- విలువలు, విశ్వసనీయత లేనీ వ్యక్తి బాబు
- దుష్టచతుష్టయంతో పోరాడుతున్నా
- బాబు గెలిస్తే సంక్షేమ పథకాలు మాయం
- పొన్నూరు సభలో జగన్ హెచ్చరిక




**గుంటూరు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ఎలాంటివాడో చెప్పడానికి 2014 కూటమి

మిగతా 6లో..

## కొత్త చరిత్రకు నందికొట్కూరే నాంది!

- టిడిపి అధినేత చంద్రబాబు నాయకుడు
- నందికొట్కూరులో జన ప్రభంజనం ప్రజాగళం
- వైసిపి పరిపాలన చెత్త పరిపాలన
- నందికొట్కూరు పిల్ల సైకో తెలంగాణ మద్యంతో వ్యాపారం చేస్తున్నాడు
- నియోజకవర్గంలో అన్ని వర్గాలతో పాటు ఎస్సీ వర్గాలో వ్యతిరేకత కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది
- పిల్ల సైకో జాగ్రత్తగా ఉండాలి
- బాలనటులను చూసి బెదిరిపోము: బైరెడ్డి శబరి
- బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తిట్టడమే ఒక అభివృద్ధి
- అల్లూరులో ఎలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు మండ్రా ఘన స్వాగతం
- నందికొట్కూర్ రూరల్ అర్బన్ సిఐల ఎస్ఐల పోలీస్ సిబ్బంది సహకారంతో సక్సెస్



**నందికొట్కూర్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరుగ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎలిప్యాడ్ వద్ద మాండ్ర ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రంలో మే 13 జరుగును ఎన్నికల దృరాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నానా చంద్రబాబు నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలోఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందికొట్కూరులో నంద్యాల అసెంబ్లీఇన్చార్జి మండల శివానందరెడ్డి

మిగతా 6లో..

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక

expresstelugudaily.com



Contacts

తెలంగాణ 95500 21491

ఆంధ్రప్రదేశ్ 94911 63914

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

(మొదటిపేజీ తరువాయి)
చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ. కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు. తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వితంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు



(మొదటిపేజీ తరువాయి)
చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా%ొ% నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ%ొ% అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్ధమా?.."అంటూ సవాల్ విసిరారు.ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే%ొ తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే%ొ% నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడతా. నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే. 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన. ఆ తరువాత కూడా మళ్లీ డైటరెక్టర్ గా గెలిచిన. 2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసిన గెలిచిన. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన. బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదు%ొ అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన. రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన%ొ% నిరుద్యోగులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షా ధర్నాలు చేసి జైలుకు పోయిన. ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన. మీ దృష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు మాత్రం విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ దృష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే. జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్ధిరాలే. జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరు. అప్పుడైనా మీకు బుద్ధి రావాలని కోరుకుంటున్నా..' అని బండి సంజయ్ అన్నారు.

# ఇదో మాఫియాల ప్రభుత్వం



**ఏలూరు,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఏపీలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా అరాచకాలు ఎక్కువైపోతున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుపై షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. బాలరాజు కనుసన్నల్లో ఇసుక మాఫియా జరుగుతోందని విమర్శించారు. గంజాయి, డ్రగ్స్ కంటైనర్‌లో వస్తున్నాయని మండిపడ్డారు. ఏపీకి జగన్ తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నిచారు. ఈ పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలన్న రాష్ట్రానికి వచ్చాయా అని నిలదీశారు. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయా...? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు సింగపూర్ చేస్తానన్నారని.. కానీ అమరావతి కాస్తా భ్రమరావతి అయిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి ఒక రాజధాని సరిపోలేదని.. మూడు రాజధానులు కావాలన్నారని.. చివరకు ఏపీకి గుండు సున్నానే మిగిల్చారని షర్మిల ఎద్దేవా చేశారు.




# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

(మొదటిపేజీ తరువాయి)
1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

# బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. చివరకు కాంగ్రెస్ పార్టీలే చేరిపోయారు.

# కాశ్మీర్‌లో భారీగా హిమపాతం

## వర్షాలతో వరదల భయం

**శ్రీనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతోపాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్-లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే పలు సర్వేలు ప్రకటిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ.. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడించినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం బీఆర్ఎస్‌కు 8 సీట్లు వస్తాయని తేలింది. అయితే ఈ 8 సీట్ల నుంచి 13, 14 గెలిచేందుకు కష్టపడుదాం అని పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం.. బీఆర్ఎస్‌కు 8, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని న్యూస్ 24 చానెల్ చెప్పింది. అదే జరిగింది.

# బెయిల్‌మీదున్న జగన్..బాబును జైల్లో పెట్టడా



**పిఠాపురం, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమేనని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినోడు ఎవడు..? ఐదు సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి..! ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులున్నాయి. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200 పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ జనం ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాడు. అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే' అని పవన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌పై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పిఠాపురం మండలంలో పవన్ రోడ్ షో నిర్వహించారు. చెందుర్తి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులతో రోడ్ షో పోటెత్తిపోయింది. ఈ రోడ్ షోలో పవన్‌తోపాటు పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పాల్గొన్నారు. రోడ్ షోలో పవన్ మాట్లాడుతూ.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీ శ్రేణుల వేదన ఏంటో తనకు అర్థమైందని అన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు వారి బాధను నేరుగా తనతో పంచుకోక పోయినా వారి మనసులో బాధను అర్థం చేసుకుని, నేరుగా రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుకు మద్దతు తెలిపానని చెప్పారు. అందరూ భయపడుతున్న రోజుల్లో తాను వెళ్లి చంద్రబాబును కలిశానని గుర్తుచేశారు. పవన్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లో.. 'నాలుగు దశాబ్దాల పాటు పార్టీని నడిపిన వ్యక్తి. వర్మ గారి లాంటి బలమైన నాయకులు ఉన్న పార్టీ. నాలుగు దశాబ్దాలుగా బలమైన కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్న పార్టీ. రాష్ట్రానికి సేవలు చేసిన పార్టీ టీడీపీయే. ప్రతి పార్టీ పాలనలో తప్పొప్పులు, విభేదాలు ఉంటాయి. అవన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించుకోవాలి. కానీ చంద్రబాబు లాంటి నాయకుడిని తీసుకెళ్లి 53 రోజులు జైల్లో కూర్చోబెట్టారు' అని ఆవేదన వ్యక్తంచేశారు. 'అడగనిదే అమ్మయినా పెట్టదంటారు. అందుకే టీడీపీ కార్యకర్తలను, జనసేన మద్దతుదారులను, బీజేపీ శ్రేణులను అడుగుతున్నా. నేను పిఠాపురం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా. నాకు మీ విలువైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. పిఠాపురంలో వర్మ గారి సహకారం మరువలేనిది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ఇద్దరం కలిసి పరిష్కరిస్తాం. క్షత్రియ కోటాలో వర్మ గారికి ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు చెప్పారు. ఆ దిశగా నేను కూడా కృషి చేస్తా' అని పవన్ కళ్యాణ్ చెప్పారు.

# ముచ్చటగా మూడోసారి- బిజెపికి అడ్డేది...!





- టార్గెట్ స్థానాలు పదిలం- మిగిలింది మెజార్టీనే?
- ఓటమిని పసిగట్టిన కాంగ్రెస్ నాయకుల బురదజల్లే ప్రయత్నం
- బిజెపి రాష్ట్ర నాయకులు తూళ్ళ వీరేందర్ గౌడ్

**తాండూరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దేశంలో ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని గెలిచే మెజార్టీ స్థానాలు ఎప్పుడో పదిలంగా ఉన్నాయని ఇక మిగిలింది.! కేవలం మెజారిటీనే అంటూ బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు. సోమవారం తాండూరు పట్టణం ఓ ప్రైవేటు హాల్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ..విదేశీ సంస్కరణలను మన దేశ ప్రజలపై మోపేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని,దేశ అభివృద్ధికి, భావితరాల అభ్యున్నతికి పాటుపడేది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో భాజపా తోనే సాధ్యమని తెలిపారు. ఆర్టికల్ 370, టెంపుల్ తలాక్,సిఎఎ తదితర చట్టాల అమలుతో దేశ ప్రజలందరినీ సమాన హెూదా కల్పించిన ఏకైక పార్టీ బిజెపి అని రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో దేశవ్యాప్తంగా 400 పైచిలుకు స్థానాలలో బిజెపి విజయం సాధించి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బిజెపికి సానుకూల పవనాలు కొనసాగుతున్నాయని యావత్ భారతదేశం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు .యువతలో 99 శాతం బిజెపి వైపు మొగ్గు చూపడం శుభ పరిణామమని అన్నారు. బిజెపి పార్టీ గుర్తు అయిన కమలం పువ్వును ప్రతి ఒక్కరి చెంతకు తీసుకువెళ్లడమే ప్రధాన లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అవకాశవాద రాజకీయాలతో పార్టీలు మారుస్తూ ఓడిపోతానని గ్రహించి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై అబద్ధపు మాటలు చెబుతూ బిజెపి పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యూ. రమేష్,రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు అంతారం లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,నాయకులు రజినీకాంత్,జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్,బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శీర్వదించి తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ఆందోల్ మండలం కొండారెడ్డి పల్లి తండాలో నిర్వహించిన భవాని మాత సేవలాల్ మహారాజ్ వార్షికోత్సవ ఉత్సవ భోగ్ పూజలో జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి జైపాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ. .ఎంపీగా ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే జహీరాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉపాధికై నిరుద్యోగ యువకుల కోసం పోరాడుతానని వలసల నివారణకు కృషి చేస్తానని అన్నారు. 14 సంవత్సరాలుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న గిరిజన బిడ్డగా మీరందరూ ఓటు వేసి ఇప్పించాలని కోరారు. ఇప్పటివరకు సురేష్ సెట్కార్ కు ఒకసారి,బీబీ పాటిల్ కు రెండు సార్లు,అవకాశం ఇచ్చామన్నారు. ఒకసారి నాకు అవకాశం ఇవ్వాలని కోరారు అధిక ఓట్లు మనవి సీట్లు వాళ్లకు ఇంకా ఎన్నాళ్లు ఇలాగే బానిస బతుకులుగా బ్రతుకుదాం ఇకనైనా మారండి మార్పు కోరుకోండి మీరందరూ ఏకమైతే నా గెలుపును ఎవరు ఆపలేరు. ప్రతి ఒక్కరు నాకు ఓటేసే బాధ్యతను మీరందరూ తీసుకోవాలని గిరిజనులకు తెలియజేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిసింగ్, మోహన్,విట్టల్,రవీందర్ నాయక్, బాల్సింగ్,గణేష్,నరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తేల్ల రవి యువసేన ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లికి చెందిన నీలి నారాయణ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తేల్ల రవి యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు తెల్ల రవికుమార్,కప్ప సంతోష్,పెద్ద కాపు శ్రీకాంత్,దామరంచ సంతోష్, హరిప్రీత్,సాయితేజ కాలనీవాసులు బాన్సువాడ సాయిలు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సాగు బాగు పథకాన్నీ పరిశీలించిన జార?ండ్ బృందం

- మిర్చి నాణ్యత యంత్రాన్ని పర్శిలించారు




**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సోమవారం నాడు కూసుమంచి రైతు వేదికలో సాగు బాగు ప్రాజెక్టును పరిశీలించి రైతులతో చర్చించడానికి వచ్చిన జార?ండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు బృందం విచ్చేసారు. ఈ కార్యక్రమం డిజిటల్ గ్రీన్ అనే సంస్థ వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ వారి సహకారంతో ఖమ్మం జిల్లాలో 2022 నుంచి సాగుబాగు ప్రాజెక్ట్ ని అమలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రైతులకు భూసార పరీక్షలు చేయించడం మరియు మిర్చి నాణ్యతను పరీక్ష చేయడం వాట్సప్ బేస్ చేసుకుని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం కల్లాల దగ్గరకే వచ్చి మిర్చి కొనడం లేదా బయ్యర్స్ ని సెల్లర్స్ ని ఒక ప్లాట్ ఫామ్ లో కలపడం ఇలాంటి కార్యక్రమాలు ఈ ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్నాయి. జార?ండ్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు రైతులతో సంభాషించి ఈ ప్రాజెక్టు ఏ విధంగా వాళ్లకు ఉపయోగపడిందో మరియు వారు ఏ అంశాలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏ అంశాలు ఇంకా మెరుగుపరిస్తే బాగుంటుందో రైతులతో చర్చించారు. మిర్చి పంటపై నేల తయారీ నుంచి కోత కోసే వరకు రూపొందించిన వీడియోలన్నీ గ్రామాల్లో రైతులకి పీకో ప్రొజెక్టర్ సహాయంతో చూపిస్తున్నారు. మరియు మిర్చి నాణ్యత యంత్రాన్ని ప్రత్యక్షంగా చూశారు. ఏ వన్ టెక్నాలజీతో పని చేస్తున్న మిర్చి నాణ్యత యంత్రాన్ని మరియు రైతుల సంభాషణలను విన్న తర్వాత వారు చాలా సంతోషించి ఈ ప్రాజెక్ట్ రైతులకు ఎంతగా ఉపయోగపడుతుందో తెలుసుకున్నామని ఈ ప్రాజెక్టుని జార?ండ్ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని తెలియజేశారు. కుమార్ తారాచంద్ ఐఎఎస్,డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఝూర?ండ్ ప్రదీప్ కుమార్ హజారి స్పెషల్ సెక్రటరీ కం అడ్వైజర్ జార?ండ్,అభినవ్ మిశ్రా ఓఎస్ డిలు రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఏ నిర్మల,జిల్లా ఉద్యానాధికారి రమణ,ఏడిఏ విజయ్ చంద్ర, కూసుమంచి ఏఓ వాణి మరియు రెండు మండలాల ఏవోలు, ఉద్యానాధికారి,ఏఈవోలు మరియు డిజిటల్ గ్రీన్ నుండి యశోద,జ్యోతి సిఆర్పిలు మరియు కూసుమంచి,ఖమ్మం రురల్, తిరుమలయపాలెం మండలాల రైతులు పాల్గొన్నారు.



## మీసం మెలేస్తున్న మార్కెట్ యార్డు దుర్గంధం







- దుర్గంధ పాన్పులపై దోమల సయ్యాటలు
- చెత్త డంపింగ్ పై మున్సిపల్ అధికారుల మీనమేషాలు
- నెల రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే
- తీవ్ర దుర్వాసనతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

**తాండూరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ గా గుర్తింపు పొందిన తాండూరు కూరగాయల మార్కెట్ యార్డులో ఎక్కడికక్కడ చెత్త కుప్పలతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నట్లు స్థానికులు ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు చెత్తను తరలించాలని పలుమార్లు విన్నవించినా కూడా ఎటువంటి స్పందన కూడా లేదని మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవట్లేదని తెలిపారు. దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తాండూరు ప్రజలు మున్సిపల్ పారిశుద్ధ్య విభాగామిని చెందిన అధికారులు ఎక్కడికక్కడ చెత్త కుప్పలను వదిలివేయడంతో మురికికూపంలా మారిన దుర్గంధ పాన్పులపై తమ జనాభాను పెంచుకునేందుకు దోమలు పోటీ పడుతున్నాయని పేర్కొనవచ్చు. గతంలో మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులు ఒకరోజు రాత్రి సమయంలోనే చెత్తను తరలించే ట్రాక్టర్ను మార్కెట్ యార్డుల్లో నిలిపించేవారు. నిలిపిన ట్రాక్టర్ లో మర్నాడు యార్డులోని దుకాణ సముదాయాలలో మిగిలిపోయిన కుళ్ళిపోయిన వ్యర్థాలను ఆ ట్రాక్టర్ లో వేసేవారు. కానీ గత రెండు నెలలుగా అలాంటి కార్యక్రమాన్ని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మర్చిపోయారని,కనీసం చెత్తను తరలించేందుకు కూడా గత నెల రోజులుగా మార్కెట్ యార్డుకు రావడంలేదని స్థానిక దుకాణ యజమానులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రోజూ క్రమం తప్పకుండా చెత్తను తరలించాలని మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులను వేడుకుంటున్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామంలో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం





- మా నాన్నను మీ అమూల్యమైన ఓటుతో దీవించి పార్లమెంటుకు పంపించండి
- రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి

**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి,గెలుపు కోసం రంజిత్ రెడ్డి,తనయుడు సిద్ధార్థ రెడ్డి సోమవారం నాడు బంట్వారం మండల పరిధిలోని సుల్తాన్ పూర్,గ్రామంలో గడపగడపకు తిరుగుతూ..ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ..ఎవరికి ఏ ఇబ్బందులు ఎదురైనా నేనున్నాను అంటూ భరోసానిచ్చే నాయకుడు రంజిత్ రెడ్డి అని మా నాన్నను మీ ఓటుతో దీవించి పార్లమెంటుకి పంపిస్తే మీ కొరకు పార్లమెంట్లో మీ గొంతుకై ప్రజలకు అండగా ఉంటాడన,చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ఎప్పుడు కృషి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్,నాగేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బర్కత్ పల్లి నరసింహులు,నాయకులు పురుషోత్తం రెడ్డి,నరసింహారెడ్డి, ఎల్లయ్య,యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి,అజీమ్, గౌస్,సుదర్శన్,సులేమాన్, యాకూబ్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేసి గెలిపించండి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ పార్లమెంట్ ఎలక్షన్లలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామ ఉపాధి హామీ కూలీలతో మరియు జంగిలోడి తండా,మెట్టు తండా,నడిమి తండా,ఎలక్షన్ లో భాగంగా ప్రచారం నిర్వహిస్తూ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి బీఆర్ఎస్ పార్టీకి,కారు గుర్తుకు ఓటు వేసి, బాజిరెడ్డి గోవర్ధన్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజేందర్, మరియు వైఎస్ ఎంపీపీ తోట రాజన్న,రావుట్ల మాజీ సర్పంచ్ తోట రాజన్న,ఉప సర్పంచ్ కోడెల రఘువస్,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మరియు పార్టీ సీనియర్ నాయకులు గ్రామీణ ఉపాధి కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్రెషన్ కు లోనై వివాహితీ ఆత్మహత్య....!

**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన నూకల తేజస్విని (24) డిప్రెషన్కులోనై ఆదివారం సాయంత్రం తన ఇంట్లో చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై మృతురాలి తల్లి మర్ల పిచ్చమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం,నారాయణ పురం గ్రామానికి చెందిన తేజస్విని పాలేరు గ్రామానికి చెందిన రంగారెడ్డితో గత మూడు ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఏడాది పాప ప్రస్తుతం గర్భిణీతో ఉంది ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీ ఏర్పాటు



**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కారేపల్లి మండలంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్,పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్జెసి క్రిష్ణ నాయకత్వంలో ఎన్నికల సమన్వయ కమిటీను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాబానోత్ మదన్లాల్ మాట్లాడుతూ ..ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాంకుడోత్ జగన్,మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్,హనుమకొండ రమేష్, సింగరేణి ఎంపీటీసీ 2 జడల వసంత వెంకటేశ్వర్లు,ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు,మైనారిటీ జిల్లా నాయకులు ఎస్కే గౌసుద్దీన్,బత్తుల శ్రీనివాసరావు,డొంకెన రవీందర్, అడప పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైరా ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్ కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులను కోరారు. కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఖమ్మంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రానున్న లోక్ సభ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,దుగ్గినేని శ్రీనివాసరావు,బానోత్ రామ్మూర్తి నాయక్,పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,రాం రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 90



## రెండు అక్షరాల శ్రీ శ్రీ
(ఏప్రిల్ 30 జయంతి సందర్భంగా...

శ్రీరంగం శ్రీనివాసరావు
అంటే తొమ్మిది అక్షరాల
నవగ్రహాల శక్తిస్వరూపమే

శ్రీ శ్రీ అన్న అతిశక్తివంతమైన
రెండు బీజాక్షరాలుగా మారింది
ఆ రెండు బీజాక్షరాలే



ఆరని ఒక...అగ్ని...కి
రగిలే ఒక....జ్వాల...కి
ప్రచండమైన ఒక...శక్తి...కి

విప్లవాత్మకమైన ఒక...మార్పు...కి
ప్రతిరూపాలయ్యాయి....
ప్రతిబింబాలయ్యాయి....

శ్రీశ్రీ అన్న ఆరెండు మంత్రాక్షరాలను
జపించిన తలంచిన చాలు తక్షణమే
మనసులో విప్లవాత్మక భావాలు

విద్యుత్ తరంగాలై ఉద్భవిస్తాయి...
పదాలు బాకులై దూసుకువస్తాయి...
ఆలోచనలు తుపాకులై పేల్తాయి...

మాటలు మందుపాత్రలౌతాయి...
పిడికిళ్లు బిగుసుకుపోతాయి...
గొంతులు సింహగర్జన చేస్తాయి...

కవితలు కత్తులై కదంతొక్కుతాయి...
అక్షరాలు ఆరని అగ్గిరవ్వలౌతాయి...
ఊహలు ఉప్పెనలై విరుచుకుపడతాయి

కవుల కలాలు ఎర్రజెండాలై ఎగురుతాయి
ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి
అంటూ నినాదాలు నింగినంటుతాయి...

అందుకే ఆ మహాకవిని ప్రతినిత్యం
మదిలో స్మరించుకొని స్ఫూర్తిని పొందాలి
అదిగో మరోప్రపంచం పిలుస్తుందన్న

ఆశతో అందరూ తృప్తిగా జీవించాలి
ఆ మహాకవి కవులందరికీ అనునిత్యం
దర్శనమిచ్చే...అరుణోదయ కిరణం...

లేదు లేదు ఆ మహాకవికి మరణం...
ఆ అమరజీవి కిదే నా అక్షర నీరాజనం...



రచన.
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్...
9110784502

# కాంగ్రెస్ ఝూటా వాగ్దానాలను ఎండగడుదాం

- 420 హామీలపై త్వరలో మరో ఉద్యమం
- రైతు సంక్షేమం కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే
- మాజీ ఎమ్మెల్యే ప్రచారానికి పోటెత్తిన జన సందోహం
- తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







**తాండూరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కాంగ్రెస్ ఝూటా వాగ్దానాలను ఎండగడుగుదామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి, మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు.సోమవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండలంలోని ఏకాంబరేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు.అనంతరం బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి, మైల్వార్,దామర్ చేడ్,బషీరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా పలు గ్రామాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి అధికారం చేపట్టిందని అన్నారు. హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కష్టం వచ్చిన నష్టం వచ్చిన ఆదుకునే బీఆర్ఎస్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని,అలాంటి నాయకున్ని పార్లమెంటుకు పంపించాలని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు.ఈ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్,బషీరాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇందర్ చెడ్ రాజు పటేల్ బషీరాబాద్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిజియాన్ ఎం.యల్.బి ఛాంపియన్ గా నిలిచిన సత్యశోధక్ పాఠశాల

- క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని జాతీయ స్థాయిలో రాణించాలి
- సత్యశోధక్ కరస్పాండెంట్ ఆర్.నర్సయ్య





**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విద్యార్థులు హైదరాబాద్ రిజియాన్ ఎం.యల్.బి ఛాంపియన్ గా నిలివడం అభినందనీయమని,ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని జాతీయ స్థాయిలో రాణించాలని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్.నర్సయ్య అన్నారు.హైదరాబాద్ రీజియన్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కలిపి)మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం.యల్.బి )కప్ అండర్ 12 ఛాంపియన్ గా నిలిచిన నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల జట్టు క్రీడాకారులను సోమవారం పాఠశాలలో సత్కరించడమైనది. పాఠశాలకు చెందిన పి. హేమంత్ ,డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్ ,జి.విశాల్ డి.అన్వేష్, బి.తిరుపతి, యస్.స్నేహిత్, కే.శ్రీకాంత్ ,బి.సాత్విక్ జి.ప్రతీప్,బి.హర్షిత్, కె.అజయ్ లకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించడమైనది. పాఠశాల జట్టు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించిన వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్,సంతోష్ లను అభినందించడమైనది .ఈ సందర్భంగా ఆర్.నర్సయ్య మాట్లాడుతూ..విద్యార్థులు నిరంతర సాధనతోనే క్రీడలలో రాణించవచ్చని,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుచుటకు కృషి చేయాలన్నారు .పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు,చదువు చెప్పిన గురువులకు,చదువుకుంటున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే కృత నిశ్చయంతో ముందడుగు వేసి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మాణిక్యారంలో ఓటర్ స్లిప్పులు పంపిణీ

**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కారేపల్లి మండలం మాణిక్యారం గుడి తండాలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ..ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి దేవి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో మాణిక్యారం గ్రామపంచాయతీలో 150,151వ పోలింగ్ బూత్ లకు సంబంధించి ఓటర్ లిస్టులో ఉన్న ఓటర్లకు వాటర్ స్లిప్పులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవితో పాటు బూత్ లెవల్ అధికారి భూక్యా రాంబాబు,పంచాయతీ సిబ్బంది బాణోత్ కిరణ్,భూక్యా మధు,పోతర్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీబీ పాటిల్ ను మరోమారు ఆశీర్వదించండి





- ఇంటింటి ప్రచారంలో బీజేపీకి విశేష స్పందన
- బీజేపీ మండలాధ్యక్షుడు ఏముల నవీన్

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా బీబీ పాటిల్ను ప్రజలు మరో మారు ఆశీర్వదించాలని బిజెపి పార్టీ కోటగిరి మండల అధ్యక్షుడు ఏముల నవీన్ కోరారు. కోటగిరి మండల కేంద్రంలోని 36,37,38,42,43,44 బూత్ లలో సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం గత 10 ఏళ్ళుగా చేపట్టిన అభివృద్ధి పనులు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ మాట్లాడుతూ..ఇంటింటి ప్రచారంలో బిజెపి పార్టీకి విశేష స్పందన లభిస్తుందని ప్రతి ఒక్కరూ నరేంద్ర మోడీ ఆశయ సాధనకు తమ వంతు సహకారం అందిస్తూ ఓటుతో మోడీకి మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.కేంద్రంలో ఉన్న నాయకులతో తనకున్న సత్సంబంధాలతో జహీరాబాద్ ఎంపీగా గత రెండు దఫాల్లో బిబి పాటిల్ జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని చెప్పారు. కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రజలందరూ ఇది గమనించి బిబి పాటిల్ ను మరో మారు ఆశీర్వదించాలని కోరారు.బిబి పాటిల్ ఎంపీ అయితే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాస్,మామిడి సాయిలు,డాన్ రాజు,గాండ్ల శేఖర్, పత్తి శ్రీను,కర్నె రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మా వడ్లు మాకివ్వండి...!

- ఏఎంసీ ఆఫీస్ ముందు బైఠాయించి రైతుల ధర్నా

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఏఎంసీ గోదాముల్లో ఉంచిన తమ వడ్లు తమకు ఇవ్వాలని కోటగిరి ఏఎంసి ఆఫీస్ ముందు బైఠాయించి రైతులు సోమవారము ధర్నా నిర్వహించారు.కోటగిరి ఏఎంసి గోదాములో సిఎంఆర్ ధాన్యం అక్రమంగా నిల్వ చేశారని వచ్చిన ఫిర్యాదుల మేరకు గోదామును అధికారులు గత కొన్ని రోజుల క్రితం సీజ్ చేశారు.ఇటీవల అడిషనల్ కలెక్టర్ సైతం గోదామును తనిఖీ చేశారు. కాగా గోదాముల్లో తాము ఉంచిన వడ్లను తమకు ఇవ్వాలని కొందరు రైతులు ఎఎంసి కార్యాలయం వద్దకు చేరుకొని నిరసనకు దిగారు.ఏఎంసీ సెక్రెటరీ గత కొన్ని రోజులుగా విధుల్లోకి రాకపోవడం ఎన్నిసార్లు అడిగినా సిబ్బంది పొంతన లేని సమాధానం చెప్పడంతో ఆగ్రహానికి గురైన రైతులు ఏఎంసీ కార్యాలయం గేటు వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఏఎంసి గోదాముల్లో అక్రమ ధాన్యం ఉంటే వెంటనే ఎంక్వయిరీ పూర్తి చేసి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.అధికారులు గోదాములు సీజ్ చేయడం వల్ల గోదాముల్లో వడ్లు నిల్వ ఉంచుకున్న అసలైన రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోయారు. ప్రస్తుతం పంట వేసే సమయం కావడంతో పెట్టుబడికి డబ్బులు అవసరమని మార్కెట్లో ప్రస్తుతం వరి ధాన్యానికి మంచి ధర ఉందని అందుచేత తమ వడ్లు ఇస్తే అమ్ముకుని సొమ్ము చేసుకుంటామని చెప్పారు.కోటగిరి ఏఎంసి సెక్రెటరీ,సిబ్బంది రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారని తమ గోడుని పట్టించుకోకుండా తమ వడ్లు తమకు ఇవ్వడానికి వెనకాడుతున్నారని రైతులు అన్నారు.కలెక్టర్ వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.లేదంటే తమ వడ్లు తమకు ఇచ్చేంతవరకు ఏఎంసి ఆఫీస్ ముందు నిరవధిక దీక్షకు దిగుతామని రైతులు హెచ్చరించారు.ఏఎంసీ గోదాముల్లో ధాన్యం ఉంచి రైతుబంధు పథకం కింద లోన్ తీసుకున్న రైతుల సైతం తాము లోన్ కట్టేసేందుకు సిద్ధంగా ఉన్నామని అయినా తమ వడ్లు తమకు ఇవ్వకుండా నెల రోజులుగా సతాయిస్తున్నారని ఏఎంసీ సెక్రెటరీ, సిబ్బందిపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కోటగిరి జెడ్పిటిసి శంకర్ పటేల్,మాజీ ఏఎంసి చైర్మన్ నీరెడి గంగాధర్,రైతులు మనోహర్, హనుమంతరావు,శ్రీధర్, సాదక్,జగన్,తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి గెలుపు కోసం వైసీపీ శ్రేణులు విస్తృత ప్రచారం



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకునందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ద్వార సుధీర్ కి,నంద్యాల జిల్లా ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి మద్దతుగా పట్టణ అధ్యక్షులు మన్సూర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్ గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బైరెడ్డి శేషశయనా రెడ్డి నగర్ 5వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు మన్సూర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్,పట్టణ ఉపాధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, వార్డు ఇంచార్జ్ సనా అబ్దుల్లా,జగన్ రఫీ కౌన్సిలర్ లు మనపాడు అశోక్, చెరుకు సురేష్,గుర్రాల భాస్కర్ రెడ్డి,బోయ శేఖర్,ఆర్ట్ శ్రీను,యం.డి ఫయాజ్,కురువ శ్రీను, సలాం,అబ్దుల్లా,మధు,సెంట్రింగ్ వలి,వెంకటస్వామి తదీతరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అమలు కానీ డైట్

- అర్ధాకలితో అలమటిస్తున్న వార్డు రోగులు
- ఆహారం అందించడంలో సమయపాలన పాటించని గుత్తేదారు
- గత కొన్నేళ్ళుగా ఆసుపత్రిలో డైట్ అమలులో ఇదే తంతు
- అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రోగులు డిమాండ్
- ఐటీడీఏ పీవో,డిసిహెచ్ఎస్ అధికారికి గిరిజన సంఘం నేతలు ఫోన్ ద్వారా పిర్యాదు







**ముంచింగిపుట్టు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా సామాన్య,మధ్య తరగతి ప్రజలే వైద్యం కోసం వస్తుంటారు. రోగుల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా పరిస్థితి కనుగుణంగా వారిని చేర్చుకుని వైద్యులు వైద్య సేవలు అందిస్తారు. ఆసుపత్రిలో చేరిన రోగులకు నిబంధనల ప్రకారము ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనం ఉచితంగా ప్రభుత్వమే అందజేయాల్సి ఉంది. కానీ ఆ దిశగా ముంచింగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్రస్థాయిలో మాత్రం డైట్ అమలు చేయడం లేదు.దీంతో రోగులు అర్ధాకలితో అలమటిస్తున్నారు.

**దీనికి సంబంధించి వివరాల్లోకెళ్తే....**

అల్లూరి సీతారామరాజు జిల్లా,ముంచింగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వార్డుల్లో వైద్యసేవలు పొందుతున్న రోగులకు ఆదివారం నుంచి సక్రమంగా భోజన సదుపాయం అందడం లేదు. ఆదివారం ఉదయం 10 గంటలైన అల్పాహారం అందలేదు. మధ్యాహ్నం 1గంటకు పెట్టాల్సిన భోజనం సాయంత్రం 4గంటలకు పెట్టారు.సాయంత్రం 7గంటలకు అందించాల్సిన భోజనం రాత్రి 11గంటలకు అది కూడా ఓ వివాహ వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని తీసుకొచ్చి రోగులకు పెట్టారు. సోమవారం ఉదయం అసలు అల్పాహారమే పెట్టలేదని,దీంతో చేసేది లేక ఆకలితో ఉండాల్సిన పరిస్థితి నెలకొందదని,కొంతమంది బయట హొటల్స్ నుంచి కొనుగోలు చేసి తెచ్చుకుని ఆకలి తీర్చుకున్నామని, అలాగే గత కొన్ని రోజులుగా ఇదే తంతు కొనసాగుతోందని రోగులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ప్రశ్నించేవారెవరు లేక సదరు టెండర్ గుత్తేదారు తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. రోగుల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొంటూ సమయపాలన పాటించకుండా వారికి అనుకూల సమయంలో అది కూడా నాణ్యత లేకుండా పెడుతున్నారని,చేసేది లేక తమ సొంత డబ్బులు వెచ్చించి అల్పాహారం,భోజనం కొనుగోలు చేస్తు ఆకలి తీర్చుకొంటున్నామని రోగులు, వారి బంధువులు గొల్లోరి సత్యవతి (బాలింతరాలు బరడ (గ్రామం),వి.దసుధ (బాలింతరాలు గాదెలబురుగు (గ్రామం), ఏ.రాజమ్మ, కిల్లో తిరుపతిలు తెలిపారు.

**సిహెచ్సి సమస్యలపై ఐటీడీఏ పీవో,డిసిహెచ్ఎస్ అధికారికి పిర్యాదు**

ఈ విషయంపై రోగులు, బంధువులు గిరిజన సంఘం నేతలు కొర్ర త్రినాథ్, సొలగం గాసిరాం దొర కు ఫిర్యాదు చేయగా సిహెచ్సీకి చేరుకొని రోగులకు పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అ నంతరం తక్షణమే సిహెచ్సి సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం నేతలు ఐటీడీఏ పీవో అభిషేక్, డిసిహెచ్ఎస్ అధికారికి ఫోను ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై డిసిహెచ్ఎస్ అధికారి స్పందించి ప్రస్తుత టెండర్ గుత్తేదారనికి తొలగించి నూతన గుత్తేదారులకు ఏర్పాటు చేయాలని వైద్యాధికారిణి కె.గీతాంజలికు ఆదేశించినట్లు గిరిజన సంఘం నేతలు స్థానిక విలేకరులకు తెలిపారు.

# కెపిహెచ్బిలో గడపగడపకు ప్రచారం,అభ్యర్థి గెలుపుకు శ్రీకారం

- కాంగ్రెస్ నేత బండి రమేష్
- ప్రచారంలో దూసుకుపోతున్న కేపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ 114లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్,కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ,కెపిహెచ్బి డివిజన్(114) ఇంచార్జ్ గాలి బాలాజీ, పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్లు పెట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయి.యువ నాయకులు రాజేష్,సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యులే అని బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ,సంధ్య, గంధం మల్లీ,పిఆర్ నాయుడు, సోనీ,సరోజ, దుర్గా,114 డివిజన్ కాంగ్రెస్ కమిటీ పాల్గొనడం జరిగింది.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష...

- హాజరైన హెచ్ఎంలు
- విడుదలైన నిధులకు తక్షణమే పనులు పూర్తి చేయాలి

**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కారేపల్లి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలకు విడుదలైన నిధులకు సంబంధించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో జి.సురేందర్ అన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంఈఓ.జయరాజు అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనుల తీరుపై జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ..కారేపల్లి మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో గల 44 పాఠశాలలకు 25 వేల రూపాయల చొప్పున మౌలిక సదుపాయాల కొరకు నిధులు విడుదలయ్యాయని తెలిపారు.ఆ నిధులతో పాఠశాలలకు టాయిలెట్స్, క్లీనింగ్,కలర్స్,స్వల్ప మరమ్మతులు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు.ప్రధానంగా మే 13వ తేదీన జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న పాఠశాలలకు మౌలిక సదుపాయాలు పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని,అయితే పాఠశాలలకు సంబంధించి చేసిన పనుల బిల్లులను మండల విద్యాశాఖ అధికారులకు అందజేస్తే అదనపు పైకానికి సంబంధించి నిధులు మంజూరు అవుతాయని అన్నారు.పాఠశాలలలో త్వరితగతిన పనులు పూర్తయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల వద్ద త్రాగునీరు,విద్యుత్తు,ఇతర సదుపాయాలు ఉండే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్,పిఆర్ఏ ఈ వాసు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను ఓడించడమే ఏకైక లక్ష్యం....!

- ప్రట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి (ఎల్ హెచ్ పిఎస్)రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్



**కురవి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పిఎస్ )నుండి బరిలో వుంటున్నట్లు గుగులోతు భీమా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ..గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న కేవలం ఆనాడు వున్న ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఓట్లు పడ్డాయని అన్నారు.కానీ తన రాజకీయ స్వలాభం కోసం,బతుకుదెరువు కోసం బహుజనవాదం ఎత్తుకొని, ప్రశ్నించే గొంతుక అంటూ ప్రజలను ఉసిగొల్పి తన వైపు మల్లించుకున్నాడని,బిఆర్ఎస్ పై పోరాటం చేస్తున్నాడని తాత్కాలికంగా ఆనాడు ప్రజలు మద్దతు ఇచ్చారు తప్ప, ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ పూటకో పార్టీ మార్చే మల్లన్నను ప్రస్తుతం తిరస్కరించారని అన్నారు.తాను జైలు జీవితం అనుభవిస్తున్నప్పుడు బిజెపి పార్టీ నాయకులు దగ్గరుండి జైలు నుండి విడిపిస్తే, జైలు నుండి విడుదలైన తర్వాత బిజెపిలో చేరాడు, కానీ కొన్ని రోజులకే బిజెపి పార్టీకి మోసం చేసి వెళ్లిపోయిన ఘనుడు తీన్మార్ మల్లన్న అని భీమా నాయక్ అన్నారు.ఆ తరువాత ఒకవైపు కాంగ్రెస్లో రెడ్ల రాజ్యం నడుస్తుందని రేవంత్ రెడ్డినీ విమర్శిస్తూ,అదే రెడ్ల సంకలో చేరి ఈరోజు అధికారం కోసం ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడడం అంటే అధికారం కోసం ఎంతకు దిగజారాడో ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. అనేకమందిని బ్లాక్ మెయిల్ చేసి,మోసం చేసి, సెటిల్మెంట్ల ద్వారా కోట్లకు పడగెత్తాడని తెలిపారు.రైతుబంధు అడిగితే రైతులని చెప్పుతో కొట్టాలి అన్న తీన్మార్ మల్లన్నను,పట్టభద్రులు చెప్పుతో కొట్టే విధంగా ఓటు ద్వారా సమాధానం చెప్పాలని భీమా నాయక్ అన్నారు.గత 27 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తున్న నన్ను ఒక సామాన్యుడిగా గెలిపించగలరని కోరుతున్నాను.

# పేద ప్రజలకు అండ కాంగ్రెస్: తోగురు అర్థర్

- హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి





**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ ఎన్నికల ప్రచారంలో పేద ప్రజలకు అండ దండ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు అన్నారు.సోమవారం మారుతి నగర్ లో ప్రజలందరితో ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను.మీ అందరి ఆశీస్సులు దీవెనలు ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు మీద ఉంచి మీ అందరు ఓటు వేసి వేయించి నన్ను ఎంఎల్ఏగా మరియు ఎంపీ అభ్యర్థిగా లక్ష్మీనరసింహ యాదవ్ ను గెలిపించాలని కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ స్టేట్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ నాగ మధు యాదవ్,కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూర్ అధికార ప్రతినిధి షరీఫ్,మారుతి నగర్ నాయకులు సద్దాం,ఏసేపు,భాస్కర్,సుధాకర్ , జూపాడుబంగ్లా షాజహాన్ మేడం పైపాలెం ఈ నాయతుల్లా మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్



**మహబూబాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా క్రియాశీలక పాత్ర పోషించి జైలు జీవితాన్ని అనుభవించి అనేక ఉద్యమాలలో భాగస్వాములై 20 సంవత్సరాల పాటు అంబేద్కర్ భావాజాలంపై విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేసిన యువ నాయకుడు అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ లౌకిక విధానాన్ని బలోపేతం చేయడం కోసం బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని భావించి మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడానికి నిబద్ధతతో సిద్ధంగా ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఆహ్వానం మేరకు వారి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ..మలిదశ తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడిగా పోరాటం చేస్తూనే ఉన్నత విద్య ఎంఎ,బిఈడీ,ఎల్.ఎల్.బి పూర్తి చేయడం తెలంగాణ ఉద్యమంలో జైలులో ఉండి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం అనేక విద్యారంగ సమస్యలపై పోరాటం నిర్వహించిన ఇనుగుర్తి సుధాకర్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించి ఎన్నో సమస్యల మీద పోరాటం చేసిన ఇనుగుర్తి సుధాకర్ లాంటి వారి చేరిక కాంగ్రెస్ పార్టీకి యువతను దగ్గర చేసేందుకు ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తరువాత జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి సుధాకర్ మాట్లాడుతూ..తన చేరికకు సహకరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్.భూక్య మురళీ నాయక్, మాజీ కేంద్రమంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్,మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఘణపురపు అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉపాధి హామీ కూలీ రేట్లను పెంచాలి

- పని ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించాలి



**కారేపల్లి, స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉపాధి హామీ కూలీలకు తగిన భద్రతను కల్పించి,దినసరి వేతన రేట్లు పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావులు డిమాండ్ చేశారు.సోమవారం కారేపల్లి పరిధిలోని మాదారం గ్రామంలో ఉపాధి హామీలు చేస్తున్న పని ప్రదేశాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విపరీతమైన ఎండల దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేసి,మంచి నీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పేస్లిప్ అందించి,ప్రతి వారం బిల్లులను చెల్లించాలని తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ సంవత్సరానికి రూ.12000 వెంటనే చెల్లించి,కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటుతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని సింగరేణి మండలం ఎంపీడీవో సురేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షులు గుగులోతు తేజ నాయక్,మండల నాయకులు తాటిపాపారావు, రావుల నాగేశ్వరావు,ధరావత్ సక్రు నాయక్,కోయిల శ్రీనివాసరావు, వేములపల్లి వీరన్న,కోయిల ఉపేందర్,కావేటి ఎంకన్న,చీమల నారాయణ కోయిల ఊసెయ్య,కాప ప్రసాదు, చీమల పుల్లయ్య, నాలినాగమ్మ,సుజాత, కౌసల్య,భవాని,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ నియోజకవర్గంలోని పూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోదీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ముందు నిలబడలేకనే.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఈసారి ఎన్నికల్లో హిందువులంతా ఏకమై భారతీయ జనతాపార్టీకి, నరేంద్ర మోదీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే రాహుల్ గాంధీ ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం ఓట్లను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.మరోవైపు.. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమని సంగీతా రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైనని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని కొండా సంగీతా రెడ్డి తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుపుతున్న నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యతన మనందరిపై ఉందని అన్నారు.

# మార్కెట్ ముందు రైతుల ధర్నా

- మానుకోట వ్యవసాయ మార్కెట్ 3 రోజులు కాదు 5 రోజులు నడపాలి
- మార్కెట్ లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి రాజన్న, నల్లపు సుధాకర్ డిమాండ్




**మహబూబాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వ్యవసాయ మార్కెట్లు ఐదు రోజులపాటు రెగ్యులర్గా నడపాలని, మార్కెట్లో మంచినీరు,సబ్సిడీ భోజనం,వేసవికాలం కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి మార్కెట్ కార్యదర్శి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గునగంటి రాజన్న,నల్లపు సుధాకర్ మాట్లాడుతూ..రబి,సీజన్ ప్రారంభమైన సందర్భంగా మార్కెట్ కువరి,అపరాలు ఇతర వ్యవసాయ దినుసులు పెద్ద మొత్తంలో వస్తున్నాయని ఈ సమయంలో మార్కెట్లు వారానికి మూడు రోజులే నడుపుతామని అధికారులు ప్రకటన చేయడం సబబు కాదని అన్నారు.మార్కెట్లు రెగ్యులర్గా నడిపి రైతుల యొక్క సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు.ఈ సీజన్లో మూడు రోజుల మార్కెట్లు నడపడం ద్వారా వ్యాపారులకు,చిల్లర కంట వారికి సహకరించినట్లు అవుతుందని ఆయన అన్నారు.అలాగే మార్కెట్లో విపరీతంగా ఎండలు కొడుతున్న ఈ సమయంలో మంచినీరు అలాగే ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఐదు రూపాయల సబ్సిడీ భోజనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలను తక్షణం అధికారులు పరిష్కరించనిచో రాబోయే కాలంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందనీ ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ పాలనతో విసుకు చెందారు: టిడిపి అధినేత





- డోన్ లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో అభిరుచి మదు
- పొత్తు ధర్మం అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా డోన్ పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో నంద్యాల పార్లమెంట్ బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మదు పాల్గొన్నారు.హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అభిరుచి మదు పుష్పగుచ్ఛం అందించారు.అభిరుచి మధును ఆప్యాయంగా పలకరించారు.నంద్యాల పార్లమెంటులో పొత్తులో భాగంగా ఉన్న అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు.డోన్ తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ ,నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి నీ బిజెపి నాయకులు కలిశారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభలో స్టేజి పైకి అధికారికంగా అభిరుచి మధును పిలవడంతో స్టేజి పై ప్రజలకు అభివాదం చేశారు.మండు టెండలో బాబు ప్రసంగానికి ప్రజలు పోటెత్తారు.సభలో బాబు మాటలు ఎండను లెక్కచేయకుండా ప్రజలు ఆసక్తిగా విన్నారు.సభలో టిడిపి,వైసిపి మేనిఫెస్టో తేడాలు వివరించారు.రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రాజెక్టులు,ఉద్యోగాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని అన్నారు.సాగునీటి ప్రాజెక్టులు,ఉద్యోగ కల్పన,మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. దుష్టపాలనకు చమర గీతం పాడి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

(మొదటి పేజీ తరువాయి)

మేనిఫెస్టో సరిపోతుందని మండిపడ్డారు. విలువలు, విశ్వసనీయత లేని బాబు.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడని విమర్శించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం జగన్.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై నిప్పులు చెరిగారు. జననేత రాకతో పొన్నూరులో పండుగ వాతావరం నెలకొంది. సీఎం నినాదాలతో ప్రచార సభ మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మరో రెండు వారాల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగబోతుందన్నారు. ఈ యుద్ధంలో ఓ వైపు కౌరవ సేన, దృష్ట చతుష్టయం ఉందని విమర్శించారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు అందరినీ మోసం చేసిన చరిత్ర ఆ కూటమిని దుయ్యబట్టారు. ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఉన్నాయని ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికీ మేలు చేసిన చరిత్రలేని వీళ్లంతా కూటమిగా చేరి ఇంటింటికీ మంచి చేసిన ఒకే ఒక్కడైన మీ జగన్‌తో యుద్ధం చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న ఆ దేవుడినే అని తెలిపారు. జగన్ పొత్తు ప్రజలతోనే ఉంన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లకు ప్రజల ఇంటి అభివృద్ధిని నిర్ణయించేవన్నారు. పేదల తలరాతలను నిర్ణయించేవని చెప్పారు. వైఎస్ జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని.. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పతకాలన్నీ ఆగిపోతాయని తెలిపారు. ఈక్రమంలో కూటమి నేతలపై వ్యాఖ్యలను తీవ్రతరం చేశారు. ముఖ్యంగా చంద్రబాబు పై విమర్శలు చేశారు. ఎన్నికల్లో చంద్రబాబు సాధ్యం కాని హామిలతో మరోసారి మోసం చేస్తున్నారని, బాబును నమ్మడమంటే పులినోట్లో తలకాయ పెట్టినట్లేనని ఆరోపించారు. వైసీపీ అమలు చేసిన పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ తిరిగి అధికారంలోకి రావాలని, చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగింపు అవుతాయని పేర్కొన్నారు. 14 ఏండ్ల పాటు సీఎంగా పనిచేసినా చంద్రబాబు గుర్తుకు వచ్చే పథకాలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. పేదలకు ఏ ఒక్క మంచి పథకాలు లేవని ఆరోపించారు. జన్మభూమి కమిటీల మీద నమ్మకం ఉంటే అధికారంలో వస్తే తిరిగి ధైర్యంగా పునరుద్ధరిస్తావా లేదా అంటూ నిలదీశారు. వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తీసుకొస్తానని వెల్లడించారు. 2014లోనూ జనసేన, బీజేపీతో కూటమి కట్టి ఎడాపెడా వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. రైతుల రుణమాఫీ, పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేయలేదని దుయ్యబట్టారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని అన్నారు. ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకు రూ. 200. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తలరాతలు రాసే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి మంచి చేసే పార్టీకి ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్ పూర్తి ప్రసంగం విశ్వసనీయత ఉన్న ఈ ప్రభుత్వం మీద విలువలు లేని చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో వింటున్నారు కదా అని అన్నారు.

# కొత్త చరిత్రకు నందికొట్కూరే నాంది!





(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గళం కార్యక్రమం నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు వరకు రోడ్ షో నిర్వహించి పటేల్ సెంటర్లో ఎన్నికల ప్రచార సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభ మండ్రా శివానందరెడ్డి అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగాటిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి రెడ్డి,నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య లు మాట్లాడుతూ.. నందికొట్కూరు నియోజకవర్గంలో రాజకీయం చేయాలంటే బైరెడ్డి బ్రాండ్ బైరెడ్డి బ్రాండ్ ను అడ్డం పెట్టుకొని వారసులని చెప్పుకోవడం వైసీపీ నాయకులకు తగదని మండిపడ్డారు.తెలుగుదేశం బిజెపి జనసేన అభ్యర్థులుగా గిత్త జయ సూర్యను నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శివరమ్మకు ఓటు వేసి గెలిపించాలి.నా రాజకీయ గురువు మాండ్ర శివానందరెడ్డి నా మీద నమ్మకంతో సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించిన ఘనత శివానందరెడ్డిదే అని అన్నారు. నందికొట్కూరులో టిడిపి సత్తా చూపిస్తామన్నారు.బైరెడ్డి శబరి రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సామాన్య రైతు కుటుంబం నుంచి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రాజకీయ చాణిక్యుడు నారా చంద్రబాబు నాయుడు.చంద్రబాబు పాలనలో నందికొట్కూరును నందనవనంగా తీర్చి దిద్దిన ఘనత చంద్రబాబుది అన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం ఐదు సంవత్సరాలో అతలాకుతలం చేయడం జరిగింది అన్నారు.నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే హయాంలో 700 కోట్లతో నందికొట్కూరు అభివృద్ధి చేసిన ఘనత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెల్లిందన్నారు.వైసీపీ పాలనలో కోళ్ల ఫారం లాంటి ఇండోర్ స్టేడియంలో నంద్యాల ఎంపీ నందికొట్కూరు నియోజకవర్గానికి బోర్వెల్ శాంక్షన్ తప్ప ఇంక ఏమీ లేవని ప్రశ్నించారు. బాల నటుల మాటలకు బెదిరిపోయే వాళ్ళం కాదు ఇది ఎస్సీ నియోజకవర్గం ఎవరి చేతిలో ఉండకూడదు నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి రౌడీయిజం, బెదిరింపులు,భూకబ్జాలు తప్ప ఇంక




ఏమీ అభివృద్ధి జరగడం లేదు.బైరెడ్డి వారసత్వం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుటుంబ వారసత్వం నాది ఇంకెవరిది కాదు.నందికొట్కూరు వైసిపి నాయకుడు బైరెడ్డిని తిట్టడం తప్ప అభివృద్ధి ఏమి లేదు వైసీపీ ప్రభుత్వం ఇంట్లో మహిళలకు ఇవ్వని గౌరవం ప్రజలకు ఇస్తుందా మీరే ఆలోచించండి.నందికొట్కూరు రౌడీ చేతుల్లో ఉండకూడదు మంచి నాయకుడు చేతుల్లో ఉండాలి. నందికొట్కూర్ నియోజకవర్గంలో ప్రతి ఇంటిని ప్రతి వర్గాన్ని యువతను నాశనం చేసింది సైకో జగన్ రైతులు,బీసీలు,ముస్లిం సోదర సోదరీమణులు ఆనందానికి దూరమయ్యారు.బిజెపి కార్యకర్తలకు జనసేన తెలుగుదేశం కార్యకర్తలకు ముస్లిం సోదరీమణులకు అభినందనల తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలలో తిరుగుబాటు కనపడుతుంది ముఖ్యంగా ఎస్సీలు కూడా తిరుగుబాటు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది దళిత ద్రోహి సైకోలు అరాచకాలు సృష్టిస్తున్నారు. నందికొట్కూరులో తెలుగుదేశం పార్టీని భారీగా గెలిపించుకుంటే కొత్త చరిత్రకు నందికొట్కూరు నాంది అన్నారు.వైసిపి పాలనలో అన్ని వర్గాలు ఆపదలో చిక్కుకున్నాయి వైసీపీది చెత్త పరిపాలన రద్దులు గుద్దులు నొక్కులు కూల్చివేతలు దాడులు కేసులు సైకో జగన్ చేసిన పనులు నందికొట్కూరుకు ఒక్క మంచి పని కూడా చేయలేదు నాకు ఎవరిమీద కోపం లేదు నా బాధంతా ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందంటే నావల్ల నేను అని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చేసి సత్తా దమ్ము ధైర్యం నాకుంది. సాగును బ్రతికించుకుందాం రైతులు రాజులు చేద్దాం అందుకే అన్నదాతను ఆదుకుందాం వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచిన వెంటనే రైతుకు అభివృద్ధికి శ్రీకారం చుడదాం. 60 రూపాయల మద్యం బాటిల్ ను నకిలీ మద్యంతో ప్రస్తుతం రూ.200 చేసి సైకో జగన్ అమ్ముతున్నాడు ఇది ఎంతవరకు సమంజసం పిల్ల సైకో తెలంగాణ మద్యంతో వ్యాపారం చేస్తున్నాడు. రాజకీయమంటే అత్యలు కాదు హత్యలు చేసే వాళ్ళ గుండెల్లో రైలు పరిగెత్తించడమే నా ఆశయం హత్యలు చేసేవాళ్లను తుదముట్టిస్తా మళ్లీ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో నుండి భారీ జన సమ్మేళనం జరిగింది.ముఖ్యంగా నందికొట్కూర్ గ్రామీణ సిఐఎస్ఐ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చంద్రబాబు నాయుడు ప్రజాగాళం సభ గ్రాండ్ సక్సెస్ అయింది టిడిపి శ్రేణులు వర్షం వ్యక్తం చేశారు.